మెయిన్
# టీ-మీడియా
సామాజికం.. ప్రజల పక్షం...
సంపుటి : 8
సంచిక : 213
పేజీలు : 3
మంగళవారం 03.03.2026
GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in
ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

డిజిటల్ మీడియా మిత్రులకు ఆహ్వానం
కేంద్ర ప్రభుత్వం రూపొందించిన
డిజిటల్ మీడియా ఇతిక్స్ కోడ్ 2021
అమలు కోసం, మన ఆత్మ గౌరవం కోసం,
జర్నలిస్టులుగా గుర్తింపు కోసం,
ఖమ్మం గడ్డ నుండి ఉద్యమానికి కార్యాచరణ చేద్దాం
సమిష్టిగా చర్చించి
కార్యక్రమం రూపొందిద్దాం
ఇట్లు
టీ-మీడియా కుటుంబం
తెలుగు డిజిటల్
సెల్ : 8919710365

# గల్ఫ్ దేశాల్లో వేలాదిమంది భారతీయులు



- భద్రతపై ఆందోళనలు
- తీసుకొచ్చేందుకు కేంద్రం కసరత్తు

**టీ మీడియా, మార్చి 2, ఢిల్లీ బ్యూరో :**
ఇరాన్, అమెరికా-ఇజ్రాయెల్ సైనిక ఘర్షణ నేపథ్యంలో చాలా పశ్చిమాసియా దేశాలు తమ గగనతలాన్ని మూసివేశాయి. ఈ జాబితాలో ఇరాన్, ఇజ్రాయెల్‌తో పాటు ఇరాక్, సిరియా, ఖతర్, బహ్రెయిన్, కువైట్ ఉన్నాయి. ఇక పాక్షికంగా గగనతలాన్ని మూసివేసిన దేశాల లిస్టులో యూఏఈ, సౌదీ అరేబియా, జోర్డాన్ ఉన్నాయి. ఇరాన్, ఇరాన్ సమర్థిత మిలిటెంట్లు అరబ్ దేశాల్లోని అమెరికా సైనిక స్థావరాలతో పాటు ఎయిర్ పోర్టులు, హోటళ్లపైనా డ్రోన్లు, మిస్సైళ్లతో దాడులు చేస్తున్నారు. దీంతో దుబాయ్, అబుదాబి, దోహా సహా గల్ఫ్ దేశాల్లోని చాలా ఎయిర్‌పోర్టులను మూసివేశారు. 1,000కిపైగా విమాన సర్వీసులను రద్దు చేశారు. దీనివల్ల ప్రతిరోజు సగటున 90వేల మంది ప్రయాణికుల రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. ఈ నేపథ్యంలో వేలాది మంది భారతీయులు గల్ఫ్ దేశాల్లో చిక్కుకుపోయారు. వీరిలో ఉద్యోగాలు చేస్తున్నవారు, టెక్ నిపుణులు, విద్యార్థులు, పర్యాటకులు ఉన్నారు. ప్రస్తుతం పశ్చిమాసియాలో యుద్ధం విస్తరిస్తున్న తరుణంలో అక్కడున్న భారతీయుల భద్రతపై ఆందోళన వ్యక్తమవుతోంది.

**- కర్ణాటక ముందడుగు!**
మిడిల్ ఈస్ట్ దేశాల్లోని భారతీయుల భద్రత అంశాన్ని తొలుత కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన రాష్ట్రాల్లో కర్ణాటక ఒకటి. దీనిపై భారత విదేశాంగ శాఖ, పౌర విమానయాన శాఖలకు కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి షాలిని రజనీశ్ వివరణాత్మక నివేదికను అందించారు. ప్రస్తుతం గల్ఫ్ దేశాల్లో ఉన్న పరిస్థితులు, అక్కడి భారతీయుల భద్రతను ప్రశ్నార్థకంగా మారుస్తున్న అంశాన్ని అందులో హైలైట్ చేశారు. కర్ణాటక రాష్ట్ర సర్కారు తన అత్యవసర ప్రతిస్పందన వ్యవస్థను ఇప్పటికే యాక్టివేట్ చేసిందని కేంద్రానికి తెలిపారు. రాష్ట్ర అత్యవసర కార్యకలాపాల కేంద్రం ద్వారా 24 గంటల హెల్ప్ లైన్‌ను నిర్వహిస్తున్నట్లు చెప్పారు.





**- ఎయిర్‌లిఫ్ట్ ఆపరేషన్ ప్రారంభించాలి!**
"ఇరాన్‌పై అమెరికా - ఇజ్రాయెల్ దాడుల తరువాత

మిగతా 3లో..

# గల్ఫ్‌లో బాంబుల వర్షం

## వలసకార్మికుల కుటుంబాల్లో అలజడి



**టి మీడియా ,మార్చి 2 , నిజామాబాద్ :**
పశ్చిమాసియాలో భీకర యుద్ధం కొనసాగుతున్న విషయం తెలిసిందే. దీని ప్రభావం ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ప్రజలపై పడుతోంది. నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల నుంచి సుమారు 75 వేలకు పైగా ప్రజలు ఉపాధి కోసం గల్ఫ్ దేశాలకు వలస వెళ్లారు. ఇరాన్‌తో అమెరికా కూటమి మధ్య యుద్ధం జరుగుతున్న నేపథ్యంలో గల్ఫ్ దేశాలకు వలస వెళ్లిన వారి కుటుంబ సభ్యులు క్షణమొకయుగంలా గడుపుతున్నారు. తమ వారి యోగక్షేమాల సమాచారం కోసం తల్లడిల్లుతున్నారు. తమ వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, క్షేమంగా ఉండాలని ప్రార్థిస్తున్నారు.

### వీరంతా ఏం చేస్తున్నారంటే
ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నుంచి వెళ్లినవారు ఎక్కువగా భవన నిర్మాణ కార్మికులుగు పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఇంకొందరు ఇంటిపనులు చేసే వారిగా, డ్రైవర్లుగా, సహాయకులుగా, హోటళ్లలో క్లీనర్?లుగా మరికొందరు సాఫ్ట్?వేర్ ఉద్యోగాలుగా ఆయా దేశాల్లో ఉంటున్నారు.

### స్వస్థలాలకు వెళ్లాలని తాపత్రయం
గల్ఫ్ దేశాలకు కార్మికులుగా వెళ్లివారి కళ్లముందే బాంబుల వర్షం కురియడంతో వారిలో ఒక్కసారిగా భయాందోళన పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో వారంతా స్వస్థలాలకు వచ్చేందుకు తాపత్రయపడుతున్నారు. అయితే ఆయా దేశాల్లో గగనతలం మూసి వేయడంతో ఎటూవెళ్లలేని దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. ఇళ్లకు వద్దామనుకుంటే విమాన సర్వీసులన్నీ రద్దయ్యాయి. మరి కొందరికి ఇళ్లకు చేరుకునేందుకు సరిపడ నగదు లేదు. ఇలాంటి అనుకోని విపత్తు రావడంతో ఏం చేయాలో తోచక ఉక్కిరిబిక్కిరవుతున్నారు. ఈ యుద్ధపరిణామం వారి కుటుంబాల భవిష్యత్తును ప్రశ్నార్థకం లోకి నెట్టేసింది. వలస వెళ్లిన వారు తమ క్షేమ సమాచారాన్ని కుటుంబ సభ్యులకు ఫోన్ల ద్వారా, సోషల్? మీడియా సాయంతో తెలిపే ప్రయత్నాలు చేస్తున్నారు.

### వంద మీటర్ల దూరంలోనే బాంబు
దుబాయ్ విమానాశ్రయానికి దగ్గరలో కామారెడ్డికి చెందిన వంగ బాల్?రెడ్డి ఓ మాల్?లో పనిచేస్తున్నారు. దీనికి దగ్గరలోనే ఓ సైనిక స్థావరం ఉంది. అయితే బాల్?రెడ్డి పనిచేస్తున్న మాల్?కు సుమారు వంద మీటర్ల దూరంలోనే ఓ బాంబు పేలింది. ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియని పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో దేవుడిపైనా భారం వేసి బతుకుతున్నామని బాల్?రెడ్డి కామారెడ్డిలో ఉన్న తన బంధువులతో ఫోన్‌లో పేర్కొన్నారు.

### సమాచారం తెలుసుకుంటున్నాం
చంద్రంగౌడ్ అనే వ్యక్తి దుబాయిలో పని చేస్తున్నాడని అతడి అన్నయ్య గోరంట్ల భాస్కర్‌గౌడ్ తెలిపారు. అతడు పనిచేస్తున్న ప్రాంతానికి దగ్గరలోనే బనియస్?లో సైనికి స్థావరాలు ఉన్నాయని తెలిపారు. అక్కడే ఇదివరకు రెండుసార్లు బాంబు పేలుళ్లు జరిగాయని చెప్పారు. ప్రస్తుతానికి చంద్రంగౌడ్ కంపెనీ క్యాంపులో ఉన్నాడనీ ఆ ప్రాంతంలో సిగ్నల్స్?ను నిలిపివేశారని అన్నారు. తమ్ముడి భద్రతపై ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకుంటున్నట్లు వివరించారు.

### సురక్షితంగా స్వస్థలాలకు తీసుకొచ్చేందుకు చర్యలు
ఇరాన్, గల్ఫ్ దేశాల్లో చిక్కుకున్న తెలుగువారు అప్రమత్తంగా ఉండాలిని సీఎం రేవంత్? రెడ్డి పిలుపునిచ్చారు. యుద్ధం కొనసాగుతున్న నేపథ్యంలో భద్రతా మార్గదర్శకాలు పాటించాలని సూచించారు. ఆయా దేశాల్లో భారత రాయబార కార్యాలయాలు జారీ చేసే హెచ్చరికలను పాటించాలని సూచించారు. తెలంగాణవాసులను సురక్షితంగా స్వస్థలాలకు తీసుకొచ్చేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని వెల్లడించారు.

### వలస కార్మికుల వివరాలు
నిజామాబాద్ జిల్లా నుంచి సుమారు 50 వేల మంది,కామారెడ్డి జిల్లా నుంచి సుమారు 30 వేల మంది ,వీరంతా దుబాయ్, కువైట్, బహ్రెయిన్, ఇరాన్, ఇరాక్, ఇజ్రాయెల్, ఖతార్, మస్కట్ ప్రాంతాలకు వలస వెళ్లారు.

# దుబాయిలో ఇరుక్కుపోయిన మంత్రి తుమ్మల

**టి మీడియా ,మార్చి 2 , హైదరాబాద్ బ్యూరో :** ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య యుద్ధం నేపథ్యంలో రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దుబాయ్‌లో చిక్కుకుపోయారు. తన కుటుంబసభ్యుల చికిత్స కోసం దుబాయ్ వెళ్లిన ఆయన.. విమానాల రద్దుతో అక్కడే ఇరుక్కుపోయారు. ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ మృతి తర్వాత గల్ఫ్ దేశాల్లో యుద్ధ జ్వాలలు ఎగిసిపడుతున్నాయి. ప్రతీకారం తీర్చుకునేందుకు ఇజ్రాయెల్, పశ్చిమాసియాలోని అమెరికా స్థావరాలపై ఇరాన్ క్షిపణులతో విరుచుకుపడుతున్నది.



యూఏఈ, కువైట్, ఖతార్, బహ్రెయిన్, ఇరాక్ దేశాల్లో అమెరికా సైనిక స్థావరాలతోపాటు విమానాశ్రయాలు, ఇతర సముదాయాలను లక్ష్యంగా చేసుకొని ఇరాన్ క్షిపణుల దాడి చేస్తున్నది. ఈ క్రమంలో దుబాయ్‌లోని ఎయిర్‌పోర్టుల్ని మూసివేశారు. ఫలితంగా విమాన రాకపోకలు నిలిచిపోయాయి. ఈ క్రమంలోనే తన బంధువులను పరామర్శించేందుకు వెళ్లిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అక్కడే చిక్కుకుపోయారు.తన కుటుంబసభ్యుల్లో ఒకరికి అనారోగ్య కారణాల రీత్యా చికిత్స కోసం ఐదు రోజుల క్రితం తుమ్మల నాగేశ్వరరావు దుబాయ్‌కు వెళ్లారు. ఇంతలోనే దుబాయ్‌పై ఇరాన్ దాడులు చేస్తుండటంతో అక్కడి ప్రభుత్వం అన్ని విమానాలను రద్దుచేసింది. దీంతో దుబాయ్‌లో సురక్షితంగానే ఉన్నప్పటికీ, ఎయిర్‌పోర్టు క్లియరెన్స్ ఇచ్చేంత వరకు ఇండియాకు తిరిగిరాలేని పరిస్థితి నెలకొంది.

# పశ్చిమాసియాలో ఉద్రిక్తత

## తెలంగాణ పౌరుల కోసం కంట్రోల్ రూమ్

**టీ మీడియా, మార్చి 2, హైదరాబాద్ బ్యూరో :**
పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో ఢిల్లీలోని తెలంగాణ భవన్?లో రాష్ట్ర ప్రభుత్వం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసింది. తెలంగాణ పౌరుల సహాయం కోసం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు దీన్ని ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. విదేశాంగశాఖ, సంబంధిత భారత రాయబార కార్యాలయాలతో తెలంగాణ భవన్ అధికారులు ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతున్నారు. ఆయా ప్రాంతాల్లో ఉన్న తెలంగాణ రాష్ట్ర పౌరులకు ఇబ్బందికర పరిస్థితి ఎదురైతే కంట్రోల్ రూమ్?ను సంప్రదించాలని అధికారులు కోరారు.

**సంప్రదించాల్సిన కంట్రోల్ రూమ్ ఫోన్ నంబర్లు ఇవే : -**
**9871999044,9910014749,9958322143,9643723157,**

### తెలుగు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి
పశ్చిమాసియా దేశాల్లో ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా గల్ఫ్ దేశాల్లో ఉన్న తెలుగువారంతా అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ఆయా దేశాల్లోని భారత రాయబార కార్యాలయాలు జారీ చేసే సూచనలు, హెచ్చరికలను పాటించాలని స్పష్టం చేశారు. ఈ మేరకు ఈ ముఖ్యమంత్రి కార్యాలయం ఎక్స్? వేదికగా ట్వీట్ చేసింది. అత్యవసర పరిస్థితి ఎదురైతే తెలుగు ప్రజలను సురక్షితంగా రప్పించేందుకు ప్రభుత్వం ఎప్పటికప్పుడు కేంద్రంతో సమన్వయం చేసుకుంటుందని చెప్పారు. ఇరాన్‌తోపాటు గల్ఫ్ దేశాల్లోని తెలంగాణవాసుల పరిస్థితిని ప్రభుత్వం నిరంతరం పరిశీలిస్తుందని తెలిపారు. కేంద్రంతో సమన్వయం చేసుకొని చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉండాలని అధికారులని అప్రమత్తం చేసినట్లు వివరించారు. తెలంగాణ ప్రజల భద్రత రాష్ట్ర ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని, ప్రతి ఒక్కరూ సురక్షితంగా ఉండాలని సీఎం ఆకాంక్షించారు.గల్ఫ్? దేశాలకు కార్మికులుగా వెళ్లివారి కళ్లముందే బాంబుల వర్షం కురియడంతో వారిలో ఒక్కసారిగా భయాందోళన పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో వారంతా స్వస్థలాలకు వచ్చేందుకు తాపత్రయపడుతున్నారు. అయితే ఆయా దేశాల్లో గగనతలం మూసి వేయడంతో ఎటూవెళ్లలేని దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ఇళ్లకు వద్దామనుకుంటే విమాన సర్వీసులన్నీ రద్దయ్యాయి.


### నిలిచిపోయిన అంతర్జాతీయ సర్వీసులు
పశ్చిమాసియాలో యుద్ధ వాతావరణం నెలకొన్న కారణంగా ఆదివారం కువైట్?, మస్కట్, బహ్రెయిన్, దమ్మామ్?, మదీనా, అబుధాబి, దుబాయ్, షార్జా, జెడ్డా, రియాద్?, దోహా తదితర నగరాల నుంచి హైదరాబాద్?కు రావాల్సిన పలు విమానాలు అక్కడే నిలిచిపోయాయి. దీంతో పాటు ఇక్కడి నుంచి ఆయా ప్రాంతాలకు వెళ్లాల్సిన పలు అంతర్జాతీయ సర్వీసులు కూడా నిలిచిపోయాయి. ఈ రకంగా విమాన సర్వీసులు అర్ధాంతరంగా నిలిచిపోవడంతో శంషాబాద్? విమానాశ్రయంలో ప్రయాణికులు, వాహనాల రద్దీ తగ్గిపోయింది.

### వలస కార్మికుల వివరాలు
కామారెడ్డి జిల్లా నుంచి సుమారు 30 వేల మంది ఉన్నారు.నిజామాబాద్? జిల్లా నుంచి సుమారు 50 వేల మంది ఉన్నారు.వీరంతా దుబాయ్?, బహ్రెయిన్, కువైట్?, ఇరాక్?, ఇరాన్?, ఇజ్రాయెల్?, ఖతార్?, మస్కట్? ప్రాంతాలకు వలస వెళ్లారు.

### దేవుడిపైనా భారం వేసి బతుకుతున్నాం
దుబాయ్? విమానాశ్రయానికి దగ్గరలో కామారెడ్డికి చెందిన వంగ బాల్?రెడ్డి ఓ మాల్?లో పని చేస్తున్నారు. దీనికి దగ్గరలోనే ఓ సైనిక స్థావరం ఉంది. అయితే బాల్?రెడ్డి పని చేస్తున్న మాల్?కు సుమారు వంద మీటర్ల దూరంలోనే ఓ బాంబు పేలింది. ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియని పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో దేవుడిపైనా భారం వేసి బతుకుతున్నామని బాల్?రెడ్డి కామారెడ్డిలో ఉన్న తన బంధువులతో ఫోన్?లో పేర్కొన్నారు.

# సీఎం తీవ్ర అసంతృప్తి పబ్లిక్ పర్సెప్షన్

## 80-90 శాతం ఉండాల్సిందే



**టి మీడియా ,మార్చి 2 , అమరావతి:**
పాలన కేవలం కాగితాలకే పరిమితం కాకూడదని, ప్రజల నుంచి వచ్చే సానుకూల స్పందనేఅసలైన సర్టిఫికేట్ అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. రియల్ టైం గవర్నెన్స్ సొసైటీ ద్వారా అందిన సర్వే నివేదికలపై ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పలు శాఖల తీరుపై ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు సీఎం చంద్రబాబు...బస్టాండ్ల దుస్థితిపై ఆగ్రహంరాష్ట్రంలోని పలు ప్రధాన బస్ స్టేషన్లలో మౌలిక సదుపాయాలు అత్యంత దారుణంగా ఉన్నాయని సీఎం మండిపడ్డారు. ముఖ్యంగా పుంగనూరు, వెంకటగిరి, పెనుకొండ, ప్రొద్దుటూరు, ఎమ్మిగనూరు, శ్రీకాళహస్తి వంటి ప్రాంతాల్లో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సర్వేలో తేలింది. టాయిలెట్లు అధ్వాన్నంగా ఉండటం, ఫ్యాన్లు తిరగకపోవడం, సరైన తాగునీరు మరియు కూర్చునే సదుపాయం లేకపోవడంపై సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని బస్టాండ్లలో తక్షణమే మరమ్మతులు పూర్తి చేయాలని, ప్రయాణికుడికి గమ్యం చేరే వరకు సౌకర్యవంతమైన ప్రయాణం కల్పించాలని స్పష్టం చేశారు.పెన్షన్లు మరియు దీపం పథకంపెన్షన్ల పంపిణీలో ఎక్కడా జాప్యం జరగకూడదని సీఎం చంద్రబాబు నాయుడు సూచించారు. 'స్వర్ణ గ్రామాలు', 'స్వర్ణ వార్డుల'పై ప్రత్యేక దృష్టి సారించి, అట్టడుగు స్థాయి వరకు లబ్ధిదారులకు సేవలు అందేలా చూడాలన్నారు. అలాగే, దీపం పథకం కింద

మిగతా 3లో..

ముఖ్య సమాచారం
టి మీడియా (తెలుగు డిజిటల్..ఛాలెంజ్)
టి మీడియా (తెలుగు డిజిటల్ ) అనుమతులు కుటుంబ సభ్యులు(రిపోర్టర్స్ తోసహా) వివరాలు /హోదా /ఫోన్ నంబర్ తో సహా. ఈ పేపర్ క్రింద ప్రతీ రోజు పేపర్ తో పాటు కన పడే విదంగా.ఆన్లైన్ లోపెట్టటం ప్రారంభం అయింది.
ఈ పని ఎ మీడియా
సంస్థ /ఇతర కార్పొరేట్ సంస్థ లు వారు చెయ్యరు./చెయ్యలేదు.
టి మీడియా గురించి చులకన మాట్లాడే వారికీ ఇదే మా ఛాలెంజ్..మీ మీడియా ఏంటీ..? మీ రు ఏంటి అనే ప్రతీ ఒక్కరిని..టి మీడియా ఈ పేపర్ గూగుల్ లో ఓపెన్ చెసి చూసు కొండి .
-యూట్యూబ్ /ఇనిస్టా /వెబ్ సైట్ లో కూడా పై వివరాలు పెట్టటం జరుగుతుంది.

# అత్యాశకు పోతే.. అన్నీ పాయే

టి మీడియా ,మార్చి 2 , జగిత్యాల :

జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ గ్రామంలో ఆన్‌లైన్ బెట్టింగ్ ఆప్.. మరో కుటుంబాన్ని శోకసంద్రంలో ముంచేసింది. సులభంగా డబ్బులు సంపాదించాలనే ఆశ.. అత్యాశే.. చివరికి ఒక కుటుంబానికి శాశ్వత చీకటిని మిగిల్చింది. జగిత్యాల లక్ష్మీపూర్‌కు చెందిన మహేష్ అనే గీత కార్మికుడు కుటుంబ పోషణ కోసం కష్టపడి జీవనం సాగిస్తున్నాడు. ఇటీవల కాలంలో సోషల్ మీడియా ద్వారా ఆన్‌లైన్ బెట్టింగ్ ఆప్‌లో దాదాపు 25 లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టాడు. మొదట కొంత లాభం వస్తున్నట్లు కనిపించడంతో మరింత డబ్బు పెట్టాడు. కానీ ఆ తర్వాత డబ్బులు నిలిచిపోవడం, అకౌంట్లు బ్లాక్ కావడం వంటి పరిణామాలు చోటు చేసుకున్నాయి.

**అవమాన భయం.. చివరికి ఆత్మహత్య**

పెట్టిన డబ్బు తిరిగి రాకపోవడంతో మహేష్ తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు. అప్పుల ఒత్తిడి, కుటుంబ బాధ్యతలు, బయట ఎదురైన మాటలు అతడిని మానసికంగా కుంగదీశాయి. ఆర్థిక సమస్యలతో పాటు మానసిక ఒత్తిడి పెరగడంతో చివరకు దారుణ నిర్ణయం తీసుకున్నాడు.. ఇనుపరాడ్డుకు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటనతో లక్ష్మీపూర్ గ్రామం ఒక్కసారిగా దిగ్భ్రాంతికి గురైంది. కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు..



**ప్రశ్నార్థకంగా చిన్నారుల భవిష్యత్తు**

మహేష్‌కు ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. తండ్రి అండ కోల్పోయిన ఈ చిన్నారుల భవిష్యత్తు ఇప్పుడు అంధకారంగా మారింది. బెట్టింగ్ మాయలో పడకపోతే ఈ రోజు మా కుటుంబం ఇలా అయ్యేది కాదు.. అంటూ బంధువులు కన్నీళ్లు పెట్టుకున్నారు.

**ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి**

జగిత్యాల జిల్లాలో ఇటీవలి కాలంలో బెట్టింగ్ ఆప్స్ కారణంగా ఇలాంటి ఘటనలు పెరుగుతున్నాయని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అక్రమ బెట్టింగ్ యాప్స్‌ను పూర్తిగా అరికట్టాలని, బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

**మాజీ మంత్రి జీవన్ రెడ్డి పరామర్శ**

విషయం తెలుసుకున్న మాజీ మంత్రి జీవన్ రెడ్డి మహేష్ ఇంటికి చేరుకుని కుటుంబాన్ని పరామర్శించారు. ఈ ఘటన చాలా బాధాకరమని పేర్కొంటూ ప్రభుత్వం తక్షణమే స్పందించి బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## గల్ఫ్ దేశాల్లో వారిని తీసుకొచ్చేందుకు చర్యలు

- ఏపీ మంత్రి కొండపల్లి శ్రీనివాస్

టి మీడియా ,మార్చి 2 , అమరావతి :



గల్ఫ్ దేశాల్లో చిక్కుకున్న తెలుగువారిని క్షేమంగా తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఏపీ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ వెల్లడించారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు.ఏపీ ఎన్నార్టీ కోఆర్డినేటర్ల ద్వారా తాత్కాలిక వసతి ఏర్పాట్లు చేశామని వివరించారు. హెల్ప్‌లైన్ నంబర్లను వినియోగించుకోవాలని కోరారు. ఏపీ ఎన్నార్టీఎస్ 24/7 హెల్ప్‌లైన్0863-2340678కు సమస్యను తెలియచేయవచ్చని పేర్కొన్నారు. తూర్పు గోదావరికి జిల్లాకు చెందిన రెండు లక్షల మంది అరబ్‌దేశాల్లో ఉన్నారని వివరించారు. ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ మృతి తర్వాత గల్ఫ్ దేశాల్లో యుద్ధ జ్వాలలు ఎగిసిపడుతున్నాయి. ప్రతీకారం తీర్చుకునేందుకు ఇజ్రాయెల్, పశ్చిమాసియాలోని అమెరికా స్థావరాలపై ఇరాన్ క్షిపణులతో విరుచుకుపడుతున్నది. యూఏఈ, కువైట్, ఖతార్, బహ్రెయిన్, ఇరాక్ దేశాల్లో అమెరికా సైనిక స్థావరాలతోపాటు విమానాశ్రయాలు, ఇతర సముదాయాలను లక్ష్యంగా చేసుకొని ఇరాన్ క్షిపణుల దాడి చేస్తున్నది.ఈ క్రమంలో దుబాయ్‌లోని ఎయిర్‌పోర్టుల్ని మూసివేశారు. ఫలితంగా విమాన రాకపోకలు నిలిచిపోయాయి. ఈ క్రమంలోనే తన బంధువులను పరామర్శించేందుకు వెళ్లిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అక్కడే చిక్కుకుపోయారు.

## విదేశాల్లో చిక్కుకున్న ప్రజలకు అండగా ప్రభుత్వం

- 24×7 కంట్రోల్ రూమ్ నంబర్స్

టి మీడియా ,మార్చి 2 , హైదరాబాద్ బ్యూరో :




మధ్యప్రాచ్య (పశ్చిమ ఆసియా)లో నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో తెలంగాణ పౌరుల కోసం న్యూ ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో తెలంగాణ ప్రభుత్వం 24ఐ7 కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసింది. ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మధ్యప్రాచ్య (పశ్చిమ ఆసియా) ప్రాంతంలోని కొన్ని దేశాల్లో ఏర్పడుతున్న పరిస్థితులను తెలంగాణ ప్రభుత్వం సమగ్రంగా పర్యవేక్షిస్తోంది. న్యూ ఢిల్లీలోని తెలంగాణ భవన్ సీనియర్ అధికారులు భారత విదేశాంగ మంత్రిత్వ శాఖతో పాటు సంబంధిత భారత రాయబార కార్యాలయాలతో ఇప్పటికే నిరంతరం సంప్రదింపులు జరుపుతూ పరిస్థితులను అంచనా వేస్తున్నారు. ఆయా దేశాల్లో నివసిస్తున్న,చిక్కుకున్న తెలంగాణ పౌరులు, వారి కుటుంబ సభ్యుల నుంచి వస్తున్న విచారణలను దృష్టిలో ఉంచుకుని, తెలంగాణ ప్రభుత్వం న్యూ ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో 24 గంటల పాటు పనిచేసే కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసింది. అవసరమైన సమన్వయం, సహాయం అందించేందుకు ఈ కంట్రోల్ రూమ్ పనిచేస్తుంది. ప్రస్తుతం ఆ ప్రాంతాల్లో ఉన్న తెలంగాణ పౌరులు లేదా తెలంగాణలో ఉన్న వారి కుటుంబ సభ్యులు ఎలాంటి ఇబ్బందులు, ప్రయాణ అంతరాయాలు లేదా అత్యవసర పరిస్థితులు ఎదురైతే ఈ కంట్రోల్ రూమ్‌ను సంప్రదించవచ్చు.

**24×7 కంట్రోల్ రూమ్ ఫోన్ నంబర్లు**

(న్యూ ఢిల్లీలోని తెలంగాణ భవన్ నుంచి పనిచేస్తుంది) వందన బరువా (పీఎస్ టు రెసిడెంట్ కమిషనర్, లైజన్ హెడ్)०91 9871999044సీహెచ్. చక్రవర్తి (పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్)०91 9958322143జావేద్ హుస్సేన్ (లైజన్ ఆఫీసర్)9910014749రక్షిత్ నాయక్ (లైజన్ ఆఫీసర్)०91 9643723157

## మల్లన్నకు విరాళంగా బంగారు రుద్రాక్ష మాల, హారం

టి మీడియా ,మార్చి 2 , నంద్యాల:



నంద్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం, ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఒకటిగా విరాజిల్లుతున్న శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లకు భక్తుల నుండి కానుకలు వెల్లువెత్తుతున్నాయి. స్వామి అమ్మవార్ల పట్ల తమకున్న భక్తిని చాటుకుంటూ భక్తులు భారీ ఎత్తున బంగారం, వెండి ఆభరణాలను సమర్పిస్తున్నారు. ఎమ్మెల్యే గల్లా మాధవి కుటుంబ సభ్యులు స్వామివారికి విశిష్టమైన స్వర్ణాభరణాలను కానుకగా అందజేశారు. బాపట్లకు చెందిన దాతలు, ఎమ్మెల్యే గల్లా మాధవి కుటుంబ సభ్యులు మల్లన్న సేవలో భాగంగా రెండు ముఖ్యమైన ఆభరణాలను తయారు చేయించారు. వాటిలో సుమారు 43 గ్రాముల బంగారంతో రుద్రాక్ష మాల, సుమారు 30 గ్రాముల మేలిమి బంగారంతో బంగారు హారాన్ని తయారుచేయించారు. రుద్రాక్షమాలలో విశిష్టమైన త్రిశూలం, ఢమరుకాన్ని కూడా పొందుపరిచారు. ఇక బంగారు హారాన్ని చక్కని నగిషీలతో అత్యంత సుందరంగా తీర్చిదిద్దారు. అమ్మవారి ఆలయ ప్రాంగణంలోని ఆశీర్వచన మండపంలో దాతలు ఈ ఆభరణాలను దేవస్థానం అధికారులకు శాస్త్రోక్తంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు దాతలకు వేదాశీర్వచనం పలికి, శ్రీస్వామి అమ్మవార్ల శేషవస్త్రాలను, తీర్థ ప్రసాదాలను అందజేశారు. శ్రీశైల క్షేత్ర వైభవాన్ని చాటిచెప్పేలా భక్తులు ఇలాంటి భారీ విరాళాలు సమర్పించడం పట్ల భక్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## పర్యావరణంకు అనుకులంగా హోలీ జరుపుకోవాలి

టీ మీడియా, మార్చి 2, వనపర్తి బ్యూరో :



భారతీయ పండుగలలో ముఖ్యమైన పండుగ హోలీ.వసంత రుతువులో రంగుల పండుగగా జరుపుకుంటారు. ఈ పండుగ చరిత్ర పురాతన హోలీ వెనుక ఉన్న ప్రధాన పౌరాణిక గాధలు, చారిత్రక అంశాలు ప్రహ్లాదుడు హోలిక దహనం చెడుపై మంచి విజయం అత్యంత ప్రాచుర్యం పొందిన కథ ప్రకారం, హిరణ్యకశిపుడు అనే రాక్షస రాజు తనను తాను దేవుడిగా భావించేవాడు. అయితే అతని కుమారుడు ప్రహ్లాదుడు విష్ణుమూర్తిని భక్తుడిగా మారాడు.ప్రహ్లాదుడిని చంపడానికి హిరణ్యకశిపుడు తన సోదరి హోలిక సహాయం కోరాడు. మంటల్లో కాలకుండా వరం పొందిన హోలిక, ప్రహ్లాదుడిని ఒడిలో కూర్చోబెట్టుకుని అగ్నిలో ప్రవేశించింది.విష్ణుమూర్తి రక్షణతో ప్రహ్లాదుడు క్షేమంగా బయటపడగా, హోలిక ఆ అగ్నిలో దహనమైంది. దీనికి గుర్తుగానే హోలీకి ముందు రోజు రాత్రి 'హోలికా దహన ము నిర్వహిస్తారు. రాధా-కృష్ణుల దైవిక ప్రేమశ్రీకృష్ణుడు చిన్నప్పుడు తన నీలి రంగు చర్మం గురించి , రాధ తెల్లటి రంగు గురించి చింతిస్తూ తల్లి యశోదకు చెప్పగా, రాధ ముఖానికి కూడా రంగు పూయమని ఆమె సూచించింది.కృష్ణుడు సరదాగా రాధ, ఇతర గోపికలపై రంగులు చల్లడం ద్వారా ఈ రంగుల పండుగ సంప్రదాయం మొదలైందని నమ్ముతారు. వసంత రుతువు ఆగమనం చీకటి నుంచి వెలుగుకు, శీతాకాలం ముగిసి వసంతం రాకకు సంకేతంగా హోలీని జరుపుకుంటారు. దీనిని కామ దహనంగా కూడా కొన్ని ప్రాంతాల్లో పిలుస్తారు.

రసాయన రంగులు వాడకుండా సహజ రంగులు వాడుదాం.రంగుల పండుగ మనందరి జీవితాలలో ఆనందం వెల్లి విరసాలనీ, కుల మతాలకు అతితంగా పండుగను జరుపుకొని భారత దేశ ఐక్యత ను ప్రపంచానికి చాటాలని పలుస శంకర్ గౌడ్ జిల్లా అధ్యక్షులు సాహితీ కళా వేదిక వనపర్తి జిల్లా కోరారు.రి



## స్వయంపరిపాలన దినోత్సవం

టీ మీడియా ,మార్చి 2,పెబ్బేరు :

పెబ్బేరు పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకున్నారు .ఈసందర్భంగా కలేక్టర్ గా మోహన్ ,డి ఇ ఓ గా సురేందర్, హెచ్ యం గా పరమేష్ తోపాటు 40మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠాలు బోధించి అలరింపజేశారు. అనంతరం సరస్వతిదేవి చిత్రపటానికి పూలమాలలు వేయగా జరిగిన సమావేశంలో తమ అనుభవాలను నెమరు వేసుకుంటున్నారు విజేతలకు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఏ విష్ణువర్ధన్ రావు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సుదర్శన్ ఇంద్రారావు నరసింహ గౌడ్, అరుణ కుమారి, డి.కృష్ణయ్య ,బీసన్న ,నాగమణి ,జి రవి, శాయిగీత , ప్రసన్న కుమారి ,మౌనిక ,నరసింహ ,వాణీశ్రీ ,మన్నెమ్మ ,కుర్మయ్య, జియో ,తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులకు మద్దతుగా నిరహార దీక్ష

- ఎంపీ డీకే అరుణ

టీ మీడియా, మార్చి 2, వనపర్తి బ్యూరో :



హైదరాబాద్ఇందిరాపార్క్ ధర్నా చౌక్ ప్రభుత్వ ఉద్యోగులకు,రిటైర్ ఉద్యోగులకు మద్దతుగా నిరహార దీక్ష కార్యక్రమంలో ఎంపీ డీకే అరుణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెనం మీద నుంచి పొయ్యిలో పడినట్లు అయ్యింది పరిస్తితి. అధికారంలోకి రావడానికి అనేక మాయమాటలు చెప్పి ప్రజలను వంచించి, మోసగించి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. వెంటనే డిఏ లు, పిఆర్సీలు ఎప్పటి కప్పుడు ఇస్తామని హామీ ఇచ్చారు.అన్ని రకాలుగా ఉద్యోగులకు ఫ్రెండ్లీగా ఉంటామని మాట చెప్పారు. అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తి అయిన ఇప్పటికి డిఏ లు, పిఆర్సీలు లేవు. పదవి విరమణ చేసే నాటికి పెద్ద మొత్తంలో డబ్బు రావాలని, ఉద్యోగులు నెలనెల దాచుకున్న డబ్బు కూడా చెల్లించలేని స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉంది.ఉద్యోగులను ప్రభుత్వం ఎంత చిన్న చూపు చూస్తుందో అర్థం అవుతుంది. పదవి విరమణ పొందిన కుటుంబాలలో ప్రశాంతత లేకుండా చేసింది. దాదాపు 70 మంది రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం ఎదురుచూసి ప్రాణాలు కోల్పోయారు.ఈ ప్రభుత్వాన్ని అడుగడుగున ప్రశ్నిస్తాం.బీజేపీ మీ అందరికి మద్దతుగా ఈ దీక్ష చేపట్టింది.తెలంగాణ ప్రజలను ప్రభుత్వం మోసం చేసిన ప్రతి తీరు ఎండగడుతాం.బీజేపీ ఎమ్మెల్యేలకు అసెంబ్లీలో మాట్లాడే అవకాశం ఇవ్వకుండా గొంతు నొక్కే ప్రయత్నం చేస్తుంది.ప్రశ్నించే వారిని,నిలదీసే వారిని అణిచివేసే విధంగా వ్యవహరిస్తున్నారు.ఎన్నికల ముందు ఉద్యోగులకు ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలి.ఈ ప్రభుత్వం ఉద్యోగులను నిండా మోసం చేసిందని అనేక మంది రిటైర్డ్ ఉద్యోగులు ఆవేదన చెందుతున్నారు.ఒక నియంతృత్వ పాలన పోయి మరో నియంతృత్వ పాలన వచ్చింది. చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఉద్యోగులను, రిటైర్డ్ ఉద్యోగులను ఆదుకోవాలి.వాళ్ళు క్లియర్ చేయాలనుకు బిల్లు క్లియర్ చేస్తున్నారు.బ్రహ్మాండంగా పర్సంటేజ్ లు తీసుకొని బిల్లులు చెల్లిస్తున్నారు.రిటైర్డ్ ఉద్యోగుల కు బెనిఫిట్స్ ఇస్తే పర్సంటేజ్ రాదు కాబట్టి ఇవ్వడం లేదు. రాష్ట్రంలో విద్య రంగాన్ని పూర్తిగానిర్లక్ష్యంచేస్తున్నారు. రెసిడెన్షియల్ స్కూల్ అని, ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ అని రోజుకో ప్రకటన చేస్తున్నారు.ఉన్న స్కూల్ లోవసతులులేవు. ప్రస్తుతం ఉన్నఒక్కోస్కూల్కి కోటిరూపాయలు ఇస్తేబ్రహ్మాండంగా అభివృద్ధి అవుతాయి. ఉపాధ్యాయుల ఖాళీలు భర్తీ చేస్తే బ్రహ్మాండంగా అవుతాయి.వీళ్ళు చేసిన ప్రకటన కన్నా తక్కువ ఖర్చు అవుతుంది.గత ప్రభుత్వం గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసిన ఇప్పటికి భవనాలు లేవు.ఇటువంటి దుస్థితిలో విద్య రంగం ఉంది.ఫబ్లిక్ స్కూల్, ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఇవన్నీ కాగితాలకే పరిమితం తప్ప.. పూర్తి చేయడం ఉండదు. మాటలతో పూట గడుపుకునే ప్రయత్నం తప్ప మరొక ఆలోచన ప్రభుత్వానికి లేదు.ఉద్యోగులకు బ్రహ్మాండమైన ప్రకటనలు చేస్తున్నారు. అవి మాటలకే పరిమితం. మొన్నటి క్యాబినెట్ లో రిటైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్ క్లియర్ చేస్తామని ప్రకటన చేసి ఉంటే బాగుండేది.మీడియా బ్యానర్ ఐటమ్స్ కోసమే ఆలోచన చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి కమిట్మెంట్ ఉంటే 24 గంటలలో రిటైర్ ఉద్యోగుల బకాయిలు చెల్లించి మీ చిత్తశుద్ధి నిరూపించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# రెండురోజులు జాగ్రత్త

టి మీడియా ,మార్చి 2 , హైదరాబాద్ బ్యూరో :



హైదరాబాద్ నగరంలో ఎటుచూసినా ట్రాఫిక్ రద్దీ కనిపిస్తున్నది. ఎప్పుడు ఏదో ఒక రోడ్డు ప్రమాదం జరుగుతున్నది. అది ఏయే రోజుల్లో, ఎప్పుడెప్పుడు జరుగుతున్నాయనేది ఎవరూ చెప్పలేకపోయినా.. గత అనుభవాల నేపథ్యంలో అంచనా వేస్తున్నారు హైదరాబాద్ సిటీ కమిషనరేట్ ట్రాఫిక్ విభాగం పోలీసులు. ఇటీవల నిర్వహించిన తాజా అధ్యయనంలో ఆశ్చర్యకరమైన, ఆందోళన కలిగించే అంశాలు వెలుగుచూశాయి. నగరంలో జరిగే రోడ్డు ప్రమాదాల్లో అత్యధికం ఆదివారం, సోమవారం రోజుల్లోనే జరుగుతున్నాయని నివేదికలు చెబుతున్నాయి. ప్రమాదాలు ఎక్కువగా రాత్రి, ప్రత్యేకించి అర్ధరాత్రి జరుగుతాయని చర్చ ప్రజల్లో ఉన్నప్పటికీ ఈ అధ్యయనంలో మాత్రం ఆశ్చర్యపోయే విధంగా ఉదయం, మధ్యాహ్నాల్లోనే ఎక్కువ ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. రోడ్డు ప్రమాదాల్లో మృతుల సంఖ్య కూడా అప్పుడే ఎక్కువగా ఉంటున్నదని పోలీసులు చెప్పారు.

**ఆది, సోమవారాల్లోనే**

హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు రోడ్డు ప్రమాదాల తీవ్రతను అంచనా వేసేందుకు ప్రత్యేక అధ్యయనం చేశారు. గత సంవత్సరం నగరంలో నమోదైన మొత్తం 2801 ప్రమాద కేసులను విశ్లేషించగా, వారం మొత్తం మీద ఆదివారం అత్యంత ప్రమాదకరమైన రోజుగా నిలిచింది. సెలవురోజు కావడంతో రోడ్లు ఖాళీగా ఉంటాయని భావించే వాహనదారులు అతివేగంతో దూసుకెళ్లడం వల్ల 448 ప్రమాదాలు జరిగాయి. వారం ప్రారంభంలో ఉండే హడావుడి, ఆఫీసులకు వెళ్లే తొందరలో 433 ప్రమాదాలు సంభవించాయి.శనివారం వారాంతపు వేడుకలు, మద్యం మత్తులో డ్రైవింగ్ చేయడం వల్ల 408 ప్రమాదాలు నమోదయ్యాయి. మిగిలిన రోజుల్లో మంగళవారం నుంచి శుక్రవారం వరకు ప్రమాదాల సంఖ్య సగటున 350 నుంచి 400 మధ్యలో ఉంది. ప్రమాదాలు కేవలం రాత్రివేళల్లోనే కాదు.. గణాంకాల ప్రకారం ఉదయం, మధ్యాహ్నం వేళల్లో కూడా జరిగినట్లు పోలీసులు చెబుతున్నారు. ఉదయం 9-10 గంటల మధ్య ఆఫీసు రద్దీ సమయం కావడంతో అత్యధికంగా 156 ప్రమాదాలు జరిగాయి. మధ్యాహ్నం మూడు నుంచి నాలుగు గంటల మధ్య ఎండ తీవ్రత లేదా అలసట వల్ల ఏమరుపాటుగా ఉండడంతో 151 ప్రమాదాలు సంభవించాయి. రాత్రి ఎనిమిది గంటల నుంచి తొమ్మిది గంటల మధ్య పనిముగించుకుని ఇంటికి వెళ్లే తొందరలో 149 ప్రమాదాలు నమోదయ్యాయి.

**ప్రమాదాలకు కారణాలివే**

రహదారులు ఖాళీగా కనిపిస్తే చాలు,, వేగం పెంచుతున్న వాహనదారులు జంక్షన్ల వద్ద రెడ్ సిగ్నల్ పడినప్పటికీ దూసుకెళు_న్నారు. అకస్మాతుగా గల్లీల నుంచి వచ్చి రోడ్డుపై వెళ్లే ఇతర వాహనాలను ఢీకొడుతున్నారు. వేగాన్ని కంట్రోల్ చేయలేక ప్రమాదాల బారిన పడుతున్నారు. ప్రమాదాల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో సిటీ ట్రాఫిక్ పోలీసులు నగరంలో జరిగిన రోడ్డు ప్రమాదాలకు ప్రధానంగా మూడు కారణాలను గుర్తించారు. ఖాళీ రోడ్లు కనిపించగానే ఎక్సలేటర్ పెంచడం, ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించకపోవడం, రాంగ్‌రూట్‌లో రావడం, అజాగ్రత్తగా యూటర్న్ తీసుకోవడం వంటి కారణాలతో పాటు వారాంతాల్లో మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి. పెరుగుతున్న ప్రమాదాలను అదుపు చేసేందుకు ట్రాఫిక్ పోలీసులు ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలను ముమ్మురం చేశారు. ఈ ఏడాది ఫిబ్రవరి నాటికే నగరంలో 600కి పైగా ప్రమాదాలు జరగడం పరిస్థితి తీవ్రతను సూచిస్తున్నది. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు పెంచడంతోపాటు, నిబంధనలు ఉల్లంఘించే వారికి జైలుశిక్షలు కూడా విధిస్తున్నారు. రోడ్డుపై మీ కోసం ఎదురుచూసే కుటుంబసభ్యులను గుర్తుంచుకోండని, వేగం కంటే ప్రాణం ముఖ్యమని పోలీసులు సూచిస్తున్నారు.

**ఏయే సమయాల్లో**

ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు -- 429
మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు -737
రాత్రి 7.01 గంటల నుంచి 9 గంటల మధ్య -281 ప్రమాదాలు
ఏయే రోజుల్లో ఎన్ని ప్రమాదాలుఆదివారం : 448,సోమవారం : 433,మంగళవారం : 413,బుధవారం : 371,గురువారం : 356,శుక్రవారం : 372,శనివారం : 408,చిలుకూరు బాలాజీ ఆలయం మూసివేత

టి మీడియా ,మార్చి 2 , హైదరాబాద్ బ్యూరో : చంద్ర గ్రహణం నేపథ్యంలో చిలుకూరు బాలాజీ ఆలయం మూసి వేస్తారని చిలుకూరు బాలాజీ ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఉదయం ఆరు గంటల నుంచి 7:30 గంటల వరకు స్వామివారి సేవలు నిర్వహించిన అనంతరం ఆలయం మూసివేస్తారని తెలిపారు.

సాయంత్రం ఏడు గంటలకు ఆలయాన్ని సంప్రోక్షణ చేస్తారని, కానీ భక్తులకు స్వామి వారి దర్శనం ఉండదని పేర్కొన్నారు. తిరిగి బుధవారం ఉదయం 6 గంటల నుంచి స్వామి వారిని దర్శనం చేసుకోవడానికి అవకాశం ఉంటుందని వారు తెలిపారు.

## హనుమాన్, పోచమ్మ దేవాలయాల వార్షికోత్సవం

టీ మీడియా ,మార్చి 2, టేక్మాల్:



మెదక్ జిల్లా టేక్మాల్ మండలంలోని కోరంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గల కొత్తపల్లి గ్రామం ఆధ్యాత్మిక చైతన్యంతో పులకించిపోయింది. గ్రామంలో వెలసిన హనుమాన్ , పోచమ్మ దేవాలయాల తృతీయ వార్షికోత్సవ వేడుకలను సోమవారం గ్రామస్తులు , భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.కనులపండువగా బోనాల ఊరేగింపుఉదయం నుండే ఆలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. పోచమ్మ అమ్మవారికి మహిళలు భక్తిశ్రద్ధలతో బోనాలను సమర్పించారు. డప్పు చప్పుళ్లు, శివసత్తుల పూనకాల మధ్య గ్రామంలో బోనాల ఊరేగింపు కనులపండువగా సాగింది. గ్రామ పురవీధులన్నీ భక్తుల కోలాహలంతో సందడిగా మారాయి.ఆంజనేయ స్వామికి అభిషేకాలు,హనుమాన్ మందిరంలో స్వామివారికి ప్రత్యేకంగా 'చంద్రం' పెట్టి, అభిషేకాలు నిర్వహించారు. భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. పాల్గొన్న ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు ఈ వార్షికోత్సవ వేడుకల్లో గ్రామ సర్పంచ్ లక్ష్మీప్రసన్న వినీత్ కుమార్, ఉపసర్పంచ్ నాగరాజు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారితో పాటు గ్రామ పెద్దలు ఉప్పరి మల్లయ్య, కుమ్మరి మల్లయ్య, ఎల్లంపల్లి కిషన్, ఈర్నాల రవీందర్ , గ్రామ యువకులు, ప్రజలు ఏకమై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## రాలి పోయిన శ్రీశైలం ప్రాజెక్టు మరో ముంపు బాధితుడు

టీ మీడియా, మార్చి 2,పెబ్బేరు:



పెబ్బేరు మండలంలోని గుమ్మడం గ్రామంలో నాలుగు దశాబ్దాలుగా శ్రీశైలం ప్రాజెక్టు నిర్వాసితుడు జీవో 98 ప్రకారం ఉద్యోగం కోసం పోరాటం చేస్తూ ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల ఇక ఉద్యోగం రాధేమోనన్న బెంగతో గుండె పగిలి చనిపోయిన సంఘటన గుమ్మడం గ్రామంలో చోటుచేసుకుంది. శ్రీశైలం ప్రాజెక్టు నీటి ముంపులో ఇల్లు భూములు కోల్పోయిన వారి కోసం జీవో నెంబర్ 98 ద్వారా ఉద్యోగాలు కల్పించాలని జీవో ప్రకారం పైగేరి కురుమన్న ఉద్యోగం కోసం దరఖాస్తు చేసుకున్నాడు .దీనికోసం పోరాటంలో భాగంగా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ఆరు నెలలు నిరంతరం నిరవధిక రిలే దీక్షలు చేయడమే కాకుండా రంగాపూర్ నుండి జాతీయ రహదారి దిగ్బంధనంలో పాల్గొనటమే కాకుండా రాష్ట్ర సచివాలయంలో మంత్రులను ఐఏఎస్ అధికారులను నిరంతరం కలుస్తూ జీవో 98 ప్రకారం ఉద్యోగాల సాధన కోసం తీవ్రంగా శ్రమించాడు.తన వయసు మించిపోతుందని ఇటు టిఆర్ఎస్ అటు కాంగ్రెస్ ప్రభుత్వాలు కూడా తమను నిర్లక్ష్యం చేస్తున్నాయని నిరంతరం క్షోభ పడుతూ సోమవారం రోజు తెల్లవారుజామున గుండె పగిలి మరణించాడు ఈ వార్త తెలిసిన మూడు తాలూకాల నిరుద్యోగ నిర్వాసితులు పెద్ద ఎత్తున గుమ్మడం గ్రామానికి చేరుకొని కురుమన్నకు నివాళు లర్పించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి శ్రీశైలం ప్రాజెక్టు నిర్వాసిత నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలని నిర్వాసితులు డిమాండ్ చేశారు మరో ముంపు బాధితునీ చావు కు కారణం కాకూడదని ప్రభుత్వాన్ని కోరుతున్నాము అని కోరారు.

# హైదరాబాద్‌కు రావాల్సిన 26 సర్వీసులు రద్దు

- ఇజ్రాయెల్- ఇరాన్ దేశాల్లో యుద్ధ వాతావరణం




**టీ మీడియా, మార్చి 2, హైదరాబాద్ బ్యూరో :**
ఇజ్రాయెల్-ఇరాన్ దేశాల్లో యుద్ధ వాతావరణం ఏర్పడటంతో అంతర్జాతీయ విమానయాన రంగంపై తీవ్ర ప్రభావం పడింది. ఆదివారం కువైట్, అబుదాబీ, రియాద్, మస్కట్, షార్జా, బహ్రెయిన్, దమ్మామ్, జెడ్డా, మదీనా, దోహా, దుబాయ్ నగరాల నుంచి హైదరాబాద్‌కు రావాల్సిన 26 అంతర్జాతీయ విమాన సర్వీసులు ఆయా ఎయిర్?పోర్టుల్లోనే ఆగిపోయాయి.

**ఉద్రిక్తత పరిస్థితులు**
ఈ నేపథ్యంలో హైదరాబాద్ నుంచి గల్ఫ్ దేశాలకు రాకపోకలు సాగిస్తున్న ఇంటర్నేషనల్ విమాన సర్వీసులు అర్ధాంతరంగా నిలిచిపోవడంతో శంషాబాద్ విమానాశ్రయంలో ప్రయాణికులు, వాహనాల రద్దీ భారీగా తగ్గింది. ఆయా దేశాల్లో ఉద్రిక్తత పరిస్థితులు తగ్గుముఖం పట్టిన తర్వాతనే గల్ఫ్ దేశాల విమాన సర్వీసులు పునఃప్రారంభం అవుతాయని ఎయిర్?పోర్ట్? అధికారులు పేర్కొన్నారు.

**ఎయిరిండియా ట్వీట్**
ఐరోపా దేశాలకు వెళ్లాల్సిన ఆరు విమాన సర్వీసులను రద్దు చేసినట్లు ఎయిరిండియా ఎక్స్‌లో పోస్టు చేసింది. అమెరికా సహా ఐరోపాలోని కొన్ని దేశాలకు వెళ్లాల్సిన విమానాలను మిడిల్ ఈస్ట్‌లో ఉన్న ప్రత్యామ్నాయ గగనతల మార్గాల ద్వారా నడిపిస్తున్నామని తెలిపింది. అవి కూడా ఆలస్యంగా నడుస్తున్నాయని వెల్లడించింది. దుబాయ్, షార్జా విమానాలన్నింటినీ రద్దు చేసినట్లు స్పైస్‌జెట్ తెలిపింది. మరికొన్ని విమానాలు ఆలస్యంగా నడుస్తుండటంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. విమానయాన సంస్థలను సంప్రదించిన తర్వాతే ఎయిర్‌పోర్టుకు రావాలని దిల్లీ అంతర్జాతీయ విమానాశ్రయం ఎక్స్‌లో పోస్టు చేసింది.యోగ క్షేమాల సమాచారం : మధ్యప్రాచ్యంలో యుద్ధం తీవ్రం కావడంతో హైదరాబాద్? ఆందోళన చెందుతోంది. ఉపాధి, ఉన్నత చదువులు, పుణ్యక్షేత్రాల సందర్శనకు ఆయా దేశాలకు వెళ్లిన తమ వారు క్షేమంగా తిరిగి వస్తారో లేదోనన్న ఆందోళన హైదరాబాద్? నగరంలోని సైదాబాద్, టోలీ చౌకి, పాతబస్తీ ప్రాంతాల్లోని బంధువులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. ఫోన్ చేసి వారి యోగక్షేమాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నారు. గల్ఫ్ దేశాలతోపాటు ఇజ్రాయెల్, ఇరాన్ ప్రాంతాల్లో హైదరాబాద్‌కు చెందిన వ్యక్తులు వేల సంఖ్యలో ఉన్నారు.

**అమెరికన్ కాన్సులేట్ వద్ద భద్రత**
యుద్ధం తీవ్రరూపు దాల్చడం, పలు విమాన సర్వీసులు రద్దు కావడం, గగనతలాన్ని మూసివేయడంతో అక్కడి వారు తమ తమ స్వదేశాలకు వెళ్లాలన్న మార్గాలు లేకుండా పోయాయి. ప్రస్తుతం యుద్ధ ప్రభావిత ప్రాంతాల్లో ఉన్నవారు బంకర్లలో తలదాచుకుంటున్నారు. ఆహారం, తాగునీటి నిల్వలు నిండుకుంటుండటంతో భయాందోళనలు ఎక్కువైపోతున్నాయి. హైదరాబాద్ నగరంలోని అమెరికన్ కాన్సులేట్, ఇతర విదేశీ కార్యాలయాల వద్ద పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేశారు.

**టూర్‌కు వెళ్లి చిక్కుకున్నారు**
మహబూబ్?నగర్? జిల్లాకు చెందిన పలువురు దుబాయిలో చిక్కుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు హైదరాబాద్‌కు చెందిన బంగారు నగలకు ఫైనాన్స్ చేసే ఓ కంపెనీ తమ బ్యాంకులో పని చేస్తున్న 340 మందిని నాలుగు రోజుల కిందట దుబాయి టూర్?కు తీసుకెళ్లింది. అందులో 8 మంది మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన వారు ఉన్నారు. వారంతా షెడ్యూల్? ప్రకారం పర్యటన ముగించుకొని శనివారం స్వదేశానికి రావాల్సి ఉంది. కానీ ఇరాన్‌పై ఇజ్రాయిల్, అమెరికా దాడులతో దుబాయితో పాటు గల్ఫ్ దేశాలు తమ గగన తలాన్ని పూర్తిగా మూసేశాయి. దీంతో వారంతా ఎయిర్?పోర్టులోనే చిక్కుకున్నారు. అనంతరం వారికి కంపెనీ ప్రతినిధులు హోటల్‌లో బస చేసేందుకు ఏర్పాటు చేశారు.అమెరికా కాన్సులేట్ వద్ద నిరసనలు : ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ మరణ వార్తతో ఆదివారం పాకిస్థాన్ రణరంగంగా మారింది. ఖమేనీ మృతికి వ్యతిరేకంగా వందలాది మంది నిరసనకారులు కరాచీలో ఉన్న అమెరికా కాన్సులేట్ వద్దకు చేరుకొని పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టారు. అక్కడ తీవ్ర ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ఈ క్రమంలో నిరసనకారులు, భద్రతా దళాల మధ్య చెలరేగిన ఘర్షణల్లో 10 మంది మరణించినట్లు స్థానిక మీడియా వర్గాలు వెల్లడించాయి. 30 మందికిపైగా గాయపడినట్లు పేర్కొన్నాయి. మరోవైపు, ఖమేనీ మృతికి వ్యతిరేకంగా పాకిస్థాన్‌లోని పలు నగరాల్లో సైతం ఆందోళనలు చెలరేగాయి.



## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే చేయూత

**టీ మీడియా, మార్చి 2,పెబ్బేరు :**
పెబ్బేరు మండలంలోని వై శాఖాపూర్ గ్రామంలో సంధ్యపాగ మన్నెం మరణించిన విషయని గ్రామ కాంగ్రెస్ శ్రేణుల ద్వారా తెలుసుకొని వనపర్తి శాసనసభ్యులు తూడిమెగా రెడ్డి స్పందించి బాధిత కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ దహన సంస్కారాల ఖర్చు నిమిత్తం 5000 రూపాయలను గ్రామ కాంగ్రెస్ శ్రేణుల ద్వారా కుటుంబానికి అందజేయాలని తెలియజేశారు .ఇట్టి కార్యక్రమంలో కావాలి గోవింద్ నాయుడు, గ్రామ అధ్యక్షులు జక్కుల శ్రీనివాసులు , ఉప సర్పంచ్ పెండెం తిరుపతి, సీనియర్ నాయకులు ఉప్పరి కృష్ణయ్య ,వెంకటయ్య ,శ్రావణ్ కుమార్, వార్డు నంబర్ మధు, మిషన్ వెంకటయ్య ,డీలర్ సహాదేవ్, రమేష్ ,జక్కుల గోవింద్ ,నాగరాజు, మైను మంగ వెంకటయ్య ,సహాదేవ్, తదితరులు ,పాల్గొన్నారు.

## చిలుకూరు బాలాజీ ఆలయం మూసివేత

**టి మీడియా ,మార్చి 2 , హైదరాబాద్ బ్యూరో :**
చంద్ర గ్రహణం నేపథ్యంలో చిలుకూరు బాలాజీ ఆలయం మూసి వేస్తారని చిలుకూరు బాలాజీ ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఉదయం ఆరు గంటల నుంచి 7:30 గంటల వరకు స్వామివారి సేవలు నిర్వహించిన అనంతరం ఆలయం మూసివేస్తారని తెలిపారు. సాయంత్రం ఏడు గంటలకు ఆలయాన్ని సంప్రోక్షణ చేస్తారని, కానీ భక్తులకు స్వామి వారి దర్శనం ఉండదని పేర్కొన్నారు. తిరిగి బుధవారం ఉదయం 6 గంటల నుంచి స్వామి వారిని దర్శనం చేసుకోవడానికి అవకాశం ఉంటుందని వారు తెలిపారు.



## రెవెన్యూ డివిజన్ కావాలి

**టీ మీడియా ,మార్చి 2 ,ఆత్మకూరు :**
తెలంగాణ సచివాలయంలో రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , రాష్ట్ర మంత్రివర్యులు వాకిటి శ్రీహరి కలిసి ఆత్మకూర్ రెవిన్యూ డివిజన్ గురించి మాట్లాడారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సానుకూలంగా స్పందించి త్వరలో ఆత్మకూరును రెవిన్యూ డివిజన్ గా చేసుకుందామని హామీ ఇచ్చారని ఇట్టి కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా , వైస్ చైర్మన్ నల్గొండ శ్రీనివాసులు ,మండల అధ్యక్షులు రాయచూరు పరమేష్, యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు తులసి రాజు యాదవ్ ,తదితరులు,పాల్గొన్నారు.



## ఆయిల్ ఫామ్ సాగుకు రైతులతో సమావేశం

**టీ మీడియా ,మార్చి 2 ,ఆత్మకూరు :**
ఆత్మకూరు మండలం గుంటిపల్లి గ్రామంలో చెన్నారెడ్డి ఆయిల్ పామ్ తోట దగ్గర ఉద్యానవన శాఖ,కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ మరియు ఫ్రీ యూనిక్ ప్రైవేట్ లిమిటెడ్ ఇండియా కార్పొరేషన్ వారు సంయుక్తంగా ఇదివరకు సాగుచేసిన ఔత్సాహిక రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయిల్ పామ్ సాగు ప్రాముఖ్యత రైతుకు కలిగే లాభాలు, ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఇస్తున్నటువంటి ఈ సబ్సిడీలు, రైతుకు తక్కువ పెట్టుబడి తో ఎక్కువ పంట ఆదాయం మొదలైన విషయాలన్నీ కూడా ఈ కార్యక్రమంలో చర్చించారు. ప్రధానంగా కెవికె మదనాపురం నుండి ప్రధాన శాస్త్రవేత్త రాజేందర్ రెడ్డి మామిడి,చెరకు, వరి,ఆయిల్ పామ్ పంటల్లో వచ్చేటటువంటి పురుగులు తెగులు వాటి యజమాని పద్ధతుల గురించి తెలియజేశారు.ఉద్యానవన అధికారి సురేష్ ఆయిల్ పామ్ పంటకు ఉండేటువంటి సబ్సిడీ పథకాలు మరియు తోటల పెంపకం గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఫ్రీ యూనిక్ కంపెనీ నుండి కేతిరెడ్డి ఆయిల్ పంప్ పంట కోత కోసేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు పంట అమ్మకం గిట్టుబాటు ధర క్షేత్రస్థాయిలో రైతులకు కంపెనీకి మధ్య పనిచేసే అధికారుల సమన్వయం మొదలైన విషయాల గురించి తెలియజేశారు.ప్రస్తుతం ఆయిల్ పంట సాగు చేస్తూ పంటను కంపెనీకి అమ్ముతూ లాభాలు తీసుకుంటున్నాటువంటి రైతులు వారి అనుభవాలను సమస్యలను మిగతా రైతులతో పంచుకున్నారు. పంటను సాగు చేయడం వల్ల తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలను అర్జించవచ్చని మిగతా రైతులకు కూడా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు కెవికె మదనాపురం ప్రధాన శాస్త్రవేత్త రాజేందర్ రెడ్డి కంపెనీ నుండి కేతిరెడ్డి కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సంస్థ ఏరియా మేనేజర్ వారి సిబ్బంది ఉద్యానవన శాఖ నుండి సురేష్ వారి సిబ్బంది, స్థానిక సర్పంచ్ ప్రజాప్రతినిధులు, రైతులు మాజీ పిఎసిఎస్ చైర్మన్లు,డైరెక్టర్లు ఆత్మకూర్ మండల వ్యవసాయ అధికారి తదితరులు పాల్గొన్నారు.



## మార్కెట్ ప్రారంభంలో పాల్గొన్న చైర్మన్

**టీ మీడియా, మార్చి 2, వనపర్తి బ్యూరో :**
వనపర్తి టౌన్ 13వ వార్డులో సాయి భార్గవి సూపర్ మార్కెట్ ప్రారంభానికి సూపర్ మార్కెట్ ఓనర్ భార్గవి శేఖర్ ఆహ్వానం మేరకు వనపర్తి మున్సిపల్ చైర్మన్ మిడిదొడ్డి మాధవి రమేష్, పుట్టపాకల మహేష్ మాజీ మున్సిపల్ చైర్మన్, బొడ్డుపల్లి పరశురాం 13వ వార్డు కౌన్సిలర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుద్యోగులు ఇలాంటి వ్యాపారాలను అభివృద్ధి చేసుకుంటే ఉద్యోగ అవకాశాలు లేకపోయినా తన స్వయంకృషితో జీవనం కొనసాగించవచ్చని వారు పేర్కొన్నారు. ప్రతి యువకులు ఏదో ఒక రంగంలో రాణించాలని ఖాళీగా ఉండ రాదని వాళ్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, వాళ్ల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## సీఎం తీవ్ర అసంతృప్తి పబ్లిక్ పర్సెప్షన్

ఇచ్చే గ్యాస్ సిలిండర్ల డెలివరీ సమయంలో ఎవరైనా అదనపు డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అవినీతి రహిత రిజిస్ట్రేషన్లురిజిస్ట్రేషన్ శాఖలో జరుగుతున్న మార్పులపై సీఎం చంద్రబాబు సంతృప్తి వ్యక్తం చేస్తూనే, కీలక సూచనలు చేశారు. రాష్ట్రంలోని 295 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో కేవలం నిజాయితీ కలిగిన అధికారులకే పోస్టింగ్ ఇవ్వాలని, అవినీతికి తావు లేకుండా స్లాట్ బుకింగ్ మరియు డిజిటల్ సేవలు కొనసాగాలని చెప్పారు.భద్రతా చర్యలు మరియు సాంకేతికతరాష్ట్రంలో బాణసంచా పేలుడు వంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా ఉండటానికి, అధికారుల బృందం తమిళనాడులోని శివకాశీకి వెళ్లి అక్కడ పాటిస్తున్న రక్షణ చర్యలపై అధ్యయనం చేయాలని సీఎం ఆదేశించారు. ప్రజలకు మరింత చేరువయ్యేందుకు 'వాట్సప్ మనమిత్ర' సేవలను 100 శాతం వినియోగంలోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు. మొత్తంగా ప్రభుత్వ పనితీరుపై ప్రజల పాజిటివ్ పర్సెప్షన్ 80 నుండి 90 శాతం వరకు ఉండాలి. అధికారులు కేవలం ఏసీ రూములకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలు పరిష్కరించాలి ఆదేశించారు సీఎం చంద్రబాబు నాయుడు.

## రాలిపోయిన మరో శ్రీశైలం నిర్వాసితుడు




**టీ మీడియా, మార్చి 02, చిన్నంబావి:**
చిన్నంబావి మండల పరిధిలోని వివిధ గ్రామాల శ్రీశైల ముప్పు బాధ్యతలు 98 జీవో నిర్వాసితులు గుమ్మడం గ్రామానికి చెందిన కురుమయ్య చనిపోయాడన్న విషయం తెలుసుకొని వారి స్వగ్రామానికి వెళ్లి మృతదేహానికి పూలమాలతో నివాళులు అర్పించారు.శ్రీశైలం ప్రాజెక్టు నిర్వాసితుల ఉద్యమంలో క్రియాశీలంగా పనిచేసిన గుమ్మడం గ్రామానికి చెందిన కురుమయ్య (65) గుండెపోటుతో సోమవారం తెల్లవారుజామున మృతిచెందారు. నాలుగు దశాబ్దాలుగా నిర్వాసితుడిగా జీవిస్తూ, జీవో నెంబర్--98 ప్రకారం ఉద్యోగం కోసం నిరంతరం పోరాడిన ఆయన మృతి నిర్వాసిత వర్గాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ విషయం తెలుసుకున్న వెంటనే శ్రీశైలం నిర్వాసితుల సంఘం సభ్యులు గుమ్మడం గ్రామానికి చేరుకుని మృతుని పార్థివదేహానికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కురుమయ్య గ్రామంలో మంచి వ్యక్తిగా పేరు పొందినవారని, ఆయన మృతి గ్రామానికి తీరని లోటు అని నిర్వాసితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగం కోసం అహర్నిశలు పోరాటంశ్రీశైలం ప్రాజెక్టు నీటిముంపుతో ఇల్లు, భూములు కోల్పోయిన నిర్వాసితులకు జీవో--98 ప్రకారం ఉద్యోగాలు కల్పించాలని కోరుతూ కురుమయ్య దశాబ్దాలుగా ఉద్యమంలో ముందుండి నడిచారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో 188 రోజులు నిరంతర రిలే నిరాహార దీక్షలు, రంగాపూర్ సమీపంలో జాతీయ రహదారి దిగ్బంధనం, రాష్ట్ర సచివాలయంలో మంత్రులు, ఐఏఎస్ అధికారులను కలవడం వంటి అనేక ఉద్యమ కార్యక్రమాల్లో కీలక పాత్ర పోషించారుతన వయసు దాటిపోతుందన్న ఆవేదనతో పాటు, టీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరి వల్ల తనకు ఉద్యోగం రాకపోవచ్చన్న బెంగతో కురుమయ్య తీవ్ర మానసిక క్షోభకు గురయ్యారని నిర్వాసితులు తెలిపారు. ఈ క్రమంలోనే గుండెపోటుతో ఆయన మృతిచెందడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం అని వారు ఆరోపించారు. ఇది సహజ మరణం కాదు ప్రభుత్వ హత్యకురుమయ్య మృతిని సాధారణ మరణంగా చూడలేమని, నిర్వాసితులపై కొనసాగుతున్న ప్రభుత్వ నిర్లక్ష్యమే ఇందుకు కారణమని ఉద్యమ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. మూడు తాలూకాల నుంచి పెద్ద సంఖ్యలో నిర్వాసితులు గుమ్మడం గ్రామానికి చేరుకుని కురుమయ్యకు ఘన నివాళులర్పించారు. శ్రీశైలం నిర్వాసిత కమిటీ సభ్యులు గోవిందు, శ్రీనివాసులు, సుధాకర్, ఈ సందర్భంగా మాట్లాడుతూ జీవో 98ను పూర్తిగా అమలు చేసి అర్హులైన నిర్వాసితులందరికీ తక్షణమే ఉద్యోగాలు కల్పించాలి. నిర్వాసితుల న్యాయపోరాటానికి నిర్వాసితులు అండగా నిలిచి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తుంది. కురుమయ్య ఆశయం కొనసాగుతుంది. ఈ కార్యక్రమంలో గోవిందు, రంగస్వామి, గుమ్మడం సుధాకర్ శ్రీకాంత్, యస్. శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## గల్ఫ్ దేశాల్లో వేలాదిమంది భారతీయులు

మిడిల్ ఈస్ట్‌లో సైనిక ఉద్రిక్తతలు పెరుగుతున్నాయి. దీంతో గల్ఫ్ దేశాల్లో ఉన్న పంజాబీలు, భారతీయుల భద్రత ప్రశ్నార్థకంగా మారుతోంది. చాలామంది భారతీయులు అక్కడ చిక్కుకుపోయారు. వాళ్లను వీలైనంత త్వరగా భారత్‌కు తీసుకురావాలి. ఈదిశగా చొరవ చూపాలని నేను ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి విజ్ఞప్తి చేస్తున్నాను. విమాన మార్గాలను తిరిగి తెరిచిన వెంటనే, భారతీయ పౌరులను సురక్షితంగా ఇండియాకు తీసుకురావడానికి ప్రత్యేక ఎయిర్‌లిఫ్ట్ ఆపరేషన్ ప్రారంభించాలని కోరుతున్నాను" అని పంజాబ్‌కు చెందిన శిరోమణి అకాలీదళ్ అధ్యక్షుడు సుఖ్‌బీర్ సింగ్ బాదల్ పేర్కొన్నారు.

### - కేంద్రాన్ని సాయం కోరాం : కేరళ
మిడిల్ ఈస్ట్‌లోని చాలా దేశాల్లో ఎయిర్ పోర్టులను మూసివేశారు. దీంతో అజర్‌బైజాన్ నుంచి షార్జా మీదుగా కువైట్‌కు వెళ్లాల్సిన ఒక విమానం కరాచీ విమానాశ్రయంలో ల్యాండ్ అయింది. ఆ విమానంలో కేరళలోని పాలక్కడ్‌కు చెందిన ఒక కుటుంబం సహా మొత్తం ఎనిమిది మంది భారతీయులు ఉన్నారు. దీనిపై మేం భారత విదేశాంగ శాఖతో సంప్రదింపులు జరిపాం. ఆ విమానంలోని భారతీయులను సురక్షితంగా తిరిగి తీసుకురావాలని కోరాం. కొలంబో మార్గం ద్వారా వారిని కేరళకు చేర్చాలని విన్నవించాం" అని కేరళ రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన ప్రవాస భారతీయుల సంక్షేమ విభాగం ఎన్ఓఆర్‌కేఏ రూట్స్ సంస్థ వెల్లడించింది.

### - భారత ప్రభుత్వం ఏం చేస్తోంది?
మిడిల్ ఈస్ట్‌లో యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్న వేళ యూఏఈ అధ్యక్షుడు షేక్ మహ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్‌తో భారత ప్రధాని మోదీ మాట్లాడారు. ఈవివరాలతో ఒక ప్రకటనను భారత ప్రధానమంత్రి విడుదల చేశారు. ఈ క్లిష్ట సమయాల్లో యూఏఈకి భారతదేశం సంఘీభావంగా నిలుస్తుందన్నారు. ఈ దాడులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ దాడుల వల్ల జరిగిన ప్రాణనష్టానికి మోదీ సంతాపం తెలిపారు. ఈ ఉద్రిక్తతలను తగ్గించడం, ప్రాంతీయ శాంతి, భద్రత, స్థిరత్వానికి మద్దతు ఇస్తామని వెల్లడించారు.

### - భారతీయులను తీసుకురావడంపై చర్చలు
ప్రస్తుతం మిడిల్ ఈస్ట్‌లో పరిస్థితి అస్థిరంగా, ఆందోళనకరంగా ఉంది. ఇలాంటప్పుడు విమాన సర్వీసుల రాకపోకలు ముప్పును కలిగిస్తాయి. అయితే, గల్ఫ్ దేశాల్లో చిక్కుకున్న భారతీయులను సురక్షితంగా తిరిగి తీసుకురావడంపై మేం దృష్టి సారించాం. దీనిపై అత్యున్నత స్థాయిలో చర్చలు జరుగుతున్నాయి. తప్పకుండా ప్రవాస భారతీయులకు ప్రభుత్వం మద్దతను అందిస్తుంది" అని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి వెల్లడించారు.

### - భారతీయ పౌరులకు సహాయం చేయడానికి చర్యలు :
**భద్రతా కేబినెట్ కమిటీ**
మిడిల్ ఈస్ట్‌లో సైనిక ఘర్షణ, భారతీయ పౌరుల భద్రతపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన భద్రతా కేబినెట్ కమిటీ (సీసీఎస్) సమీక్షా సమావేశాన్ని నిర్వహించింది. గల్ఫ్ దేశాల్లోని భారతీయుల భద్రతపై ఈ కమిటీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ పరిణామాల వల్ల ప్రభావితం అవుతున్న భారతీయ పౌరులకు సహాయం చేయడానికి అవసరమైన, ఆచరణీయమైన చర్యలు చేపట్టాలని సంబంధిత విభాగాలన్నింటినీ ఆదేశాలు జారీచేసింది. గల్ఫ్ దేశాల మీదుగా రాకపోకలు సాగించే భారతీయ ప్రయాణికులు ఎదుర్కొంటున్న సవాళ్లు, ప్రాంతీయ భద్రత, వాణిజ్య కార్యకలాపాలపై పడే ప్రభావాలపైనా ఈ సమావేశంలో చర్చించారు.

### - మేం దుబాయ్‌లో ఇరుక్కుపోయాం
మేం హోలిడే ట్రిప్ కోసం కుటుంబాలతో కలిసి దుబాయ్‌కు వచ్చాం. మార్చి 1న మేం రాజస్థాన్‌కు తిరిగి వెళ్లాల్సి ఉంది. కానీ అకస్మాత్తుగా విమాన సర్వీసులు రద్దు అయ్యాయి. దీంతో దుబాయ్‌లోని హోటల్‌లో ఉంటున్నాం. ఇక్కడ హోటల్ ఛార్జీలు, అదనపు ట్యాక్సులు భారీగా ఉన్నాయి. ఆహార ఏర్పాట్లకూ బాగానే ఖర్చు వస్తోంది. ప్రస్తుతం దుబాయ్‌లో అత్యవసర సేవలు మాత్రమే నడుస్తున్నాయి. దాడుల భయంతో మేం హోటల్ బయటికి వెళ్లడం లేదు. మాలాగ విదేశాల్లో ఇరుక్కుపోయిన భారతీయ టూరిస్టులకు భారత ప్రభుత్వం మద్దతును అందించాలి" అని రాజస్థాన్‌లోని బరాన్ జిల్లాకు చెందిన వ్యాపారులు నరేంద్ర ఖండేల్వాల్, నావల్ కిశోర్ గార్గ్ ఇంటర్నెట్ కాల్ ద్వారా చెప్పారు.

### - సురక్షితంగా తిరిగి రావాలని ప్రార్థిస్తున్నాం
మా కుటుంబం దుబాయ్‌లో సురక్షితంగానే ఉంది. కానీ విమానాల రాకపోకలకు సంబంధించిన పరిస్థితి అస్పష్టంగా ఉండటంతో ఆందోళన కలుగుతోంది. ఇక్కడి బంధువులు, శ్రేయోభిలాషులు నిరంతరం వాళ్లతో మాట్లాడుతున్నారు. వారు సురక్షితంగా తిరిగి రావాలని ప్రార్థిస్తున్నారు" అని రాజస్థాన్‌లోని బరాన్ జిల్లాకు చెందిన నావల్ కిశోర్ గార్గ్ సోదరుడు పవన్ కుమార్ తెలిపారు.

### - దుబాయ్‌లో చిక్కుకున్న 23 మహారాష్ట్ర పౌరులు
"మహారాష్ట్రలోని ఠాణె నుంచి 23 మంది కలిసి దుబాయ్ టూర్‌కు వచ్చాం. ఈ టూర్‌కు వచ్చిన వారిలో 12 మంది సీనియర్ సిటిజన్లు ఉన్నారు. మార్చి 1నే మేం మహారాష్ట్రకు తిరిగి చేరాల్సి ఉంది. కానీ అకస్మాత్తుగా దుబాయ్‌లో విమాన సర్వీసులు రద్దయ్యాయి. భారతదేశానికి సురక్షితంగా తిరిగి వెళ్లడానికి మాకు సహాయాన్ని అందించాలని భారత విదేశాంగ శాఖను కోరాం. ఈ పరిస్థితుల్లో భారత ప్రభుత్వం మాకు ఆర్థిక, రవాణా సహాయాన్ని చేయాలి" అని దుబాయ్‌లో చిక్కుకున్న రమేష్ ధల్పే తెలిపారు.

### - 80 మందికిపైగా విద్యార్థులు అక్కడే ఇరుక్కుపోయారు
"మేం మహారాష్ట్రలోని పుణెలో నిర్వహించే ఇందిరా స్కూల్ ఆఫ్ బిజినెస్ స్టడీస్‌కు చెందిన 80 మందికిపైగా ఎంబీఏ విద్యార్థులు, నలుగురు ఫ్యాకల్టీ సభ్యులు దుబాయ్ టూరుకు వెళ్లారు. విమాన సర్వీసులు రద్దు కావడంతో వాళ్లంతా దుబాయ్‌లోని హోటల్‌లో ఉంటున్నారు. ఈ సమాచారాన్ని మేం భారత విదేశాంగ శాఖ, పౌర విమానయాన శాఖలకు అందించాం. వారిని భారత్‌కు తీసుకొచ్చే ఏర్పాట్లు చేయమని కోరాం" అని ఇందిరా స్కూల్ ఆఫ్ బిజినెస్ స్టడీస్ ఛైర్‌పర్సన్ తరితా శంకర్, డీన్ జనార్ధన్ పవార్ తెలిపారు.

### - చేతిలో దిర్హాంలు లేక అవస్థలు పడుతున్నాం
నేను పంజాబ్‌లోని బటిండాలో ఉన్న ఒక విద్యాసంస్థలో ప్రిన్సిపల్‌ను. మేం దుబాయ్ టూరుకు వచ్చి ఇరుక్కుపోయాం. అకస్మాత్తుగా విమాన సర్వీసును రద్దు చేశాం. ఇలా జరుగుతుందని మాకు తెలియదు కదా. దుబాయ్ టూర్ ఇక ముగుస్తుందని, మేం దిర్హాం కరెన్సీ మొత్తం ఖర్చు చేశాం. ఇప్పుడు మా చేతిలో దిర్హాం కరెన్సీ లేదు. దీంతో ఖర్చుల కోసం ఇబ్బంది అవుతోంది. కనీసం మెడిసిన్స్ కొనలేకపోతున్నాం. చాలామంది ప్రయాణికులు అనారోగ్యంతో ఉన్నారు. మాకు సహాయం చేయాలని భారత ప్రభుత్వాన్ని కోరుతున్నాం" అని నీరు గార్గ్ తెలిపారు.

### - దుబాయ్ ఎయిర్‌పోర్టు దగ్గరే పేలుడు జరిగింది : పీవీ సింధు
తాను ఇంగ్లండ్‌లోని బర్మింగ్‌హామ్‌కు వెళ్తుండగా దుబాయ్ ఎయిర్‌పోర్టులో ఇరుక్కుపోయానంటూ ఒలింపిక్ మెడలిస్ట్ పీవీ సింధు సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెట్టారు. కొన్ని గంటల క్రితం ఎయిర్‌పోర్టు సమీపంలో ఒక పేలుడు జరిగిందని ఆమె తెలిపారు. తన కోచ్ నిలబడిన ప్రదేశానికి దగ్గరలోనే ఆ పేలుడు జరగడంతో ఆందోళనకు గురయ్యామన్నారు. పేలుడు జరిగిన ప్రదేశంలోని మంటలు, పొగలను చూశామని సింధు చెప్పారు. ప్రస్తుతం తాము ఎయిర్ పోర్టు లోపల ఉన్నామని ఆమె వెల్లడించారు. దుబాయ్‌లోని పరిస్థితులను చూస్తుంటే ఆందోళనగా ఉందని పేర్కొన్నారు.



## గృహప్రవేశ వేడుకకు మాజీ శాసనసభ్యులు

**టీ మీడియా , మార్చి 2,కొల్లాపూర్:**
రంగాపురం శివారెడ్డి నర్సాయిపల్లి గ్రామానికి చెందిన సింగిల్ విండో డైరెక్టర్ గండు అర్జునయ్య గారి ఆహ్వాన మేరకు నూతన గృహప్రవేశ వేడుకకు హాజరై సత్యనారాయణ వ్రతం పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి గండు అర్జునయ్య కి వారి కుటుంబ సభ్యులకు నూతన గృహప్రవేశ వేడుక శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సర్పంచ్ ఖాజా బేగం అన్వర్ సింగిల్ విండో మాజీ ప్రెసిడెంట్ జంబులు బుచ్చా రెడ్డి గారు, మాజీ సర్పంచ్ సత్యం యాదవ్ ఉప సర్పంచ్ స్వామి , సింగిల్ విండో డైరెక్టర్ నరహరి గౌడ్, 5వ వార్డ్ మెంబర్ శ్రావణి పృథ్వీరాజ్, 6వ శేషమ్మ బుజ్జన్న , 7వ 9వ వార్డ్ మెంబర్ లక్ష్మీ నరసింహ , వార్డ్ నెంబర్ చిట్టకొండ ఆంజనేయులు , తాళ్ళ రాములు , శ్రీనివాసులు , వెంకటేష్ , తాళ్ళ వెంకటస్వామి , రామకృష్ణ , బయ్య రాంబాబు , బేజిని స్వామి , మహేష్ , తాళ్ళ హనుమంతు, తాళ్ళ శ్రీను , రామస్వామి , పర్వతాలు , బయ్య కాశమ్మ , సాయిరాం , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**టీ మీడియా, మార్చి 2, చిన్నంబావి:**



చిన్నంబావి మండల పరిధిలోని అమ్మాయి పల్లి గ్రామానికి చెందిన వ ం ల్లి కా ర ్జ న నాయుడు కుమార్తె వేదశ్రీ (పాప) కు అనారోగ్యం తో గత కొన్ని రోజుల క్రితం నుంచి స్టార్ హాస్పిటల్ లో ఆరోగ్య శ్రీ కింద వైద్యం చేయించుకొని స్వగ్రామానికి వచ్చిన అనంతరం విషయం తెలిసిన వెంటనే గ్రామ సర్పంచ్ మాధగౌని కవిత ప్రభంజన్ గౌడ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోహన్ రెడ్డి, నరేష్ గౌడ్, సుకుమార్, దర్గయ్య, కార్యకర్తలతో కలిసి మల్లికార్జున నాయుడు కుటుంబాన్ని పరామర్శించి మానవత దృక్పథం తో పాప ఇతరాత్ర ఖర్చులకు ఆర్థిక సహాయం చేశారు. ఇకపై ఎలాంటి సమస్యలు ఉన్న మా దృష్టికి తీసుకురావాలని మా పరంగా మరియు ప్రభుత్వ పరంగా ఎలాంటి సహాయ సహకారాలు అయినా తప్పకుండ చేస్తామని మల్లికార్జున్ నాయుడు కుటుంబానికి హామి ఇచ్చారు. గ్రామంలో ప్రజలకు ఎటువంటి సమస్య లేకుండా సమస్యలు పరిష్కారం అయ్యే దిశగా చూసుకుంటానని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోహన్ రెడ్డి, అనంత నరేష్ గౌడ్, బిట్టు, సుకుమార్, మోహన్ గౌడ్, దర్గయ్య, ఈశ్వరయ్య, తదితరులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబ సభ్యులకు ఓదార్పు

**టీ మీడియా, మార్చి, వనపర్తి బ్యూరో :** వనపర్తి జిల్లా కేంద్రం లోని 22 వ వార్డు గణేష్ నగర్ లో సోమవారం చీర్ల చిన్నయ్య (బొంబాయి చిన్నయ్య ) అనారోగ్యంతో మృతి చెందారు. ఇట్టి విషయం కాలనీ వాసులు 22 వ వార్డు కౌన్సిలర్ ఏర్వ అరుణ మెకానిక్ శ్రీను కి తెలుపగ వెంటనే వారి నివాసంకి వెళ్లి మృతుని కుటుంబ సభ్యులని ఓదార్చి చేసిన 22 వ వార్డు కౌన్సిలర్ ఏర్వ అరుణ మెకానిక్ శ్రీను వారి కుటుంబ సభ్యులకు 5000/– రూపాయల ఆర్థిక సహాయం చేశారు.